

# గెలుపు ఓడింది

భమిడి వెంకటేశ్వర్లు

గోపాలరావు కళ్యాణి వైపే చూస్తూ నీళ్ళు నములుతున్నాడు. అప్పుడప్పుడు గుటకలు మింగుతూ ఏవో ఆలోచనల్లో కన్ఫ్యూజు అవుతూ మెలికలు తిరుగుతున్నాడు.

కళ్యాణికి పది నెలల క్రితమే డిగ్రీ చేతికొచ్చింది. అప్పట్నుంచి, ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుండగా నాలుగు నెలల క్రితమే ప్రస్తుత వుద్యోగం వచ్చింది. అయితే యీ విరామ సమయంలో ఆమెకు పత్రికలు చదవటం, సినిమాలు చూడటం. పెళ్ళి చూపులకు హాజరవటం తన అనుభవంలో మిగిలాయి.

ఇంక హీరో గోపాలరావుకి వయసు ముప్ఫయ్... ఏడేళ్ళ ఉద్యోగ జీవితం, నాలుగేళ్ళ పెళ్ళి చూపుల అనుభవం, వుందని చెప్పచ్చు. అతని ప్రస్తుత స్కోరు నలభై ఎనిమిది, స్టిల్ బ్యాటింగ్ యిన్ మారేజ్ అటెండెన్సు. ఎవరైనా అతన్ని 'నీ కెటువంటి అమ్మాయి కావాలి, ఏవేం తీసుకుంటావు,అని అడిగితే – వెంటనే యిలా జవాబు చెప్తాడు, "ఓ అరవై వేలన్నా తీసుకోకపోతే ఏం బాగుంటుంది! డిగ్రీ చదులైనా వుండకపోతే ఏం లాభం! ఉద్యోగం లేని పెళ్ళాం దేనికి! అందం, ఆకర్షణ లేనిదాన్ని కట్టుకుని ఏం చేసేది! సినిమాలు, షికార్లు అంటూ నన్ను వేధిస్తే ఎలా బతికేది' మరో మగాడి వైపు చూసినా, మాట్లాడినా నా మనసంగీకరించదేమో! విలాస జీవితం కావాలంటే నేను తెలుగు గంగలో దూకి చావాల్సిందే! ఆఫీసు నుంచి ఆరున్నరకైనా కొంపకు చేరకపోతే ఎలా! ఏడాది కోమాటైనా బహుమతులు పుట్టింటి నుంచి తేగల్గే తెలివి, నేర్పు వుండే అమ్మాయైతే బెటరు!" అంటూ మానిఫెస్టోలోని వివరాలు ఏకరువు పెడ్తాడు.

"మరి నీకేం అస్తిపాస్తులున్నాయ్" అని ఎవరైనా ప్రశ్నించారనుకోండి – అందుకు జవాబు కూడా రెడీగా వుంటుంది. "మా నాన్న, శివరామయ్య రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో పని చేస్తూ ఏడెనిమిది లక్షలు పట్టేసాడు. నాలుగు యిళ్ళు కొన్నాడు. అయితే ఓసారి అవినీతి నిరోధక అధికారులకు దొరికిపోయాడు. ఓ రెండు లక్షలు ఖర్చు పెడితే ఉద్యోగం మళ్ళీ వచ్చేదే.. కాని ఎందుకు చెప్పండి... ఇంక నేనొక్కడ్నే కొడుకుని... ముగ్గురు అక్కయ్యలకు వివాహాలు చేసేసాడు మా నాన్న. కాబట్టి మనకు బాధ్యతలు లేవు. నేను నిశ్చింతగా, ఆడబ్బుని ఖర్చు పెట్టుకో వచ్చు" అని.

ఇప్పుడు కళ్యాణి రాకతో, సెక్షన్లో రద్దీ పెరిగింది. ఆమెతో కబుర్లు కాకరకాయలు చెప్పేందుకు కుర్రకారులు పోటీ పడుతున్నారు. అది చూస్తున్నప్పట్నుంచీ గోపాలరావుకి వంటి మీద జెర్రులు పాకుతున్నాయి. కాళ్ళు, చేతులు ఆడటం లేదు... తనని ఎలా ట్రాప్ చేయాలి... తన ధారికి ఎలా తెచ్చుకోవాలి – అనే ఆలోచిస్తున్నాడు.

ఇద్దరి మధ్యా చనువు బాగా పెరిగింది.

ఇంక ఆలస్యం చేయకుండా ఓ రోజు అడిగేసాడు గోపాలరావు "నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను." అని.

కళ్యాణి భళ్ళున నవ్వి అంది "ఎంత కట్నం యిస్తారు."

అంతే, అతని గుండె ఓ సారి ఆగి తిరిగి కొట్టుకోసాగింది. "వాట్ నేను కట్నం యివ్వటం ఏమిటి... నువ్వే నాకు యివ్వాలి" అని గర్వంగా అన్నాడు.

మరోసారి నవ్వింది కళ్యాణి "అది మరొకరి విషయంలో కావచ్చు. నేను ఉద్యోగం చేస్తూ వెయ్యి రూపాయల జీతం తెస్తున్నాను. అంటే ఏడాదికి పన్నెండు వేలు అన్న మాట. మీకు యింటి పని, పడకింటి పని చేసేందుకు నాకు జీతాన్ని

కట్నంగా యివ్వాలి ఎం తిస్తారు చెప్పండి రేపే మా వాళ్ళని పంపిస్తాను నిశ్చయంగా అంది తను

'మగాడు ఏనుగుతో సమానం ఏనుగు చచ్చినా, బతికినా విలువ తగ్గదు మామూలుగా నా రేటు లక్ష నీకు ఏభై వేలు తగ్గింపు

"నాకు తగ్గింపు ధరలో వచ్చే మొగుడొద్దు నాకు క్వాలిఫికేషనుకంటే, క్వాలిటీ ముఖ్యం పైగా మీ ఫాదరు శివరామయ్యగారు గడ్డి తిని సంపాదించి లక్షలు గడించారు అటువంటి వారికి కోడలుగా వెళ్ళటం నాకిష్టం లేదు " కళ్యాణి తన అభిప్రాయం చెప్పింది

ఇదంతా ఎలా తెలిసిందాని ఆశ్చర్యపోతున్నాడు గోపాలరావు వెంటనే తమాయించుకుని, అవకాశం పోగొట్టుకోకూడదన్న వుద్దేశ్యంతో అన్నాడు "ఏభైకి తక్కువైతే బాగుండదు నువ్వు చెప్పు ."

కళ్యాణి బ్యాగ్‌లోంచి ఓ ఫొటో తీసి చూపించింది "ఇతను బాంకులో ప్రొబేషనరీ ఆఫీసరు ఇది కట్నం లేని పెళ్ళి నా పెళ్ళి తనితో నిశ్చయమైంది నువ్వు కేవలం గుమాస్తాగాడివి నువ్వు ఎదుగూ బొదుగూ లేని ఉద్యోగస్తుడివి మన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు నాకు మేనమామ నిన్ను శంకరగిరి మాన్యాలకు పంపించగలను ఇటువంటి గొంతెమ్మ కోరికలతో అమ్మాయిలను చూడకు నీ సంగతి తెలుసుకునేందుకే యిలా చనువుగా ప్రవర్తించారు నువ్వు కట్నం, కానుకలు తీసుకుని పెళ్ళాడితే నీ ఉద్యోగానికే ఎసరెట్టించేస్తాను నా రిజిగ్నేషను లెటరు రెండు మూడు రోజుల్లో అంగీకరించబడుతుంది బీ కేర్ ఫుల్ " అంటూ ఫొటో లాక్కుంది కళ్యాణి

రెడు రోజుల తరువాత ఆమె వెళ్ళిపోయింది

అంతటి సంచలనాన్ని, తుఫానుని రేపిందామె కలవరం, కంగారు పుట్టించింది దాదాపు రెండు నెలలు దాకా మామూలు మనిషి కాలేకపోయాడు మనసులో బెదురు లేకపోలేదు తప్పనిసరిగా పెళ్ళి చూపులకు వెళ్ళొస్తున్నాడు ఇంకా గ్రీన్ సిగ్నలు యివ్వబడలేదు

ఈ విధంగా రోజూ ఆలోచిస్తుండగానే మరో నెల ఇంకో నెల గడిచిపోయాయి ఏమైనా కళ్యాణికి తన గొప్పదనాన్ని చూపించాలని, పెద్దింటి సంబంధం పొందాలనే ప్రయత్నంలోనే స్కోరుని పెంచసాగాడు గోపాలరావు సరిగ్గా అదే సమయంలో, అతని దగ్గరకు ఓ పెద్దమనిషి వచ్చారు ఆజానుబాహు విగ్రహం, సిల్కు లాల్చీ, ఖద్దరు పంచె, భుజంమీద కండువా, వేళ్ళకు ఉంగరాలు, కళ్ళకు ఖరీదైన కళ్ళజోడు ఆయన రాకతో గుభాళించిన సెంటు వాసన

ఆయన పేరు కనకారావు చేతిలో గోపాలరావుకు సంబంధించిన వివరాలు వున్నాయి ఓ కాగితంలో

కొంచెం మాట్లాడాలి అంటూ ఆ కాగితాన్ని అతని చేతిలో పెట్టాడు కనకారావు ఇద్దరూ బయటకు నడిచారు.

గేటు దగ్గర ప్రీమియర్ పద్మిని కారు వుంది. కనకారావు డోరు తెరిచి డ్రైవింగు సీటులో

# నిరుద్యోగ పర్వం

మెడవంచి
మెడలు వేశాయి
యూనివర్సిటి పస్సాసై
మెడపట్టి
గెంటేశారు
అదే యూనివర్సిటీలో
ఉద్యోగాని కెళితే

–గుంటుపల్లి కిరణ్‌కుమార్

## గెలుపు ఓడింది

కూర్చున్నాడు గోపాలరావుని కూడా కూర్చోమన్నట్టుగా చూసాడు, డోరు తెరుస్తూ

"హోటల్ అశోకాలో మాట్లాడుకుందాం కొంచెం ఆలస్యమైనా ఫరవాలేదు కదా అంటూ కారుని పోనిచ్చాడు కనకారావు

తన అదృష్టానికి పరవశించిపోతుంటాడు గోపాలరావు కళ్యాణి ఫ్లాష్‌లో మెరిసింది అదృష్టం యీ విధంగా తలుపు తడుతుందని తను ఎప్పుడూ వూహించలేదు. ఆమెను తిప్పి కొట్టే అవకాశంగా భావించాడు గోపాలరావు.

ఇది యిలా వుండగా సెక్షనులో స్టాఫు, సిబ్బంది మరోలా వూహించసాగారు " గోపాలరావు అదృష్టవంతుడు కాదు సంబంధం కట్నం, కానుకలు, లాంఛనాలు బాగానే ముడతాయి దీనితోనైనా ఒప్పుకుంటే మంచిది రొట్టె విరిగి నేతిలో పడింది. మనకు మంచి పార్టీ యిస్తాడు" అని

హోటలు ముందు కారు ఆగింది ఇద్దరూ రూము నెంబరు నూట పదహారులోకి నడిచారు అది ఏ సీ రూము లోపల కూర్చోగానే బోయ్ వచ్చి కూల్‌డ్రింక్స్ పెట్టాడు వారి ముందు

"నా పేరు కనకారావు ఏక్లాస్ కంట్రాక్టరుని మీ ఆఫీసర్లంతా నాకు బాగా తెలుసు ముఖ్యంగా మీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు నా క్లాస్‌మేట్ మీ ఫాదరు శివరామయ్య నాకు తెలుసు కాని ఆయనకు నేను తెలియకపోవచ్చు నేను ఫోను చేస్తే ఏ మినిస్టరైనా చెప్పిన పని చేస్తాడు ఎంతో మంది ఆఫీసర్లు నా డబ్బు తిన్నారు ఇదంతా నా గురించి చెప్పుకోటం కాదు మాట వరసకి చెప్తున్నాను. అంతే" అంటూ జేబులో నుంచి ఓ ఫొటో తీసి గోపాలరావుకిచ్చాడు కనకారావు

ఆ ఫోటో ఓ అమ్మాయిది పేరు మందాకిని వయసు యిరవై రెండు ఎత్తు అయిదు రెండు బరువు నలభై ఆరు చదువు బి ఏ ఫోటో వెనుకనున్న వివరాలు అవి కలర్ ఫోటో కావటంతో ఆమె చాలా అందంగా కనపడుతోంది ముఖ్యంగా కళ్యాణికంటే అందగత్తెలా కనిపించింది ఇప్పుడు గోపాలరావు చూపులు ఫోటో నుంచి తప్పుకోవటంలేదు అప్పుడే మనసులో స్థిరనివాసం ఏర్పరచుకుంది మందాకిని

నువ్వు యింతవరకూ చూసిన అమ్మాయిలు నాకు తెలుసు. ఏ కారణాలతో కాదన్నావో కూడా తెలుసు. నీకు ఏం కావాలో ఎంత కావాలో, ఎందుకు కావాలో తెలుసు నాకు మీ ఫాదరు పావలా లంచంతో ఉద్యోగ జీవితం ఆరంభించాడు లక్షలు సంపాదించినా ఏం లాభం? కాఫీ తాగడు సిగరెట్టు కాల్చడు మందుకొట్టడు పావలా ఖర్చు పెట్టి పెళ్ళానికి పూలు కొనడు ఎందుకీ సంపాదన మందాకిని నాకు ఒక్కతే కూతురు నీ గురించి తెలిసాక నీకు యివ్వాలనిపించింది ఏమంటావ్ కనకారావు అంటున్నాడు

గోపాలరావుకు యిదంతా కలగా, సినిమాగా వుంది

నా గురించి, నా కూతురికి పెళ్ళిచేసే ఉద్దేశ్యంతో చెప్తున్నానని భావించవద్దు నేను చూసిన మొదటి సంబంధం యిది నువ్వు కాదంటే మరో ప్రయత్నం చేస్తాను నా పలుకుబడితో పెద్ద ఉద్యోగం వేయిస్తాను లేదంటే యిక్కడే ప్రమోషను త్వరగా వచ్చేలా చూడగలను బాండు మేళాంతో ఘనంగా వివాహం చేస్తాను వీడియో రికార్డింగ్ చేయిస్తాను కనకారావు అతని వైపు చూస్తూ చెప్తున్నాడు

సరే' అనేయాలనుంది గోపాలరావుకి కాని కన్నవాళ్ళకు చెప్పి చేయాలని మరో వైపు. ఇంకా ఎందరిని చూడాలి' ఇప్పటికే వయసు ముప్ఫయికి పెరిగింది ఒంటరి బతుకు. ఏకశయ్య జీవితం కళ్యాణిని పెద్ద దెబ్బతీయాలంటే మందాకిని తన భార్య కావాలి ఏదో చెప్పబోయాడు.

అసలు విషయం నాకు మందాకిని తప్ప ఎవరూ లేరు నీకేం కావాలో ముందే అడుగు పెళ్ళయ్యాక అడిగితే యిచ్చేదిలేదు సాధింపులు వేధింపులు అంటే నాకు గిట్టవు నా కూతురిని పువ్వుల్లో పెట్టి పెంచాను అది బాధపడటం నాకు నచ్చదు నేను ఫోను చేస్తే ఏ పోలీసు అధికారైనా పరుగెట్టుకు వస్తాడు

కనకారావుకి ఎలా జవాబు చెప్పాలో గోపాలరావుకి అర్థం కావటంలేదు కారణం మాత్రం ఒక్కటే' కనకారావు ఛస్తే అంతా తనకే దక్కుతుంది ఎటూ మనసులో వున్న కట్నం ఫిగరు 'అరవై చెప్పాలనుకున్నాడు కానుకలు, లాంఛనాలకు 'ఇరవై చెప్పాలనుకున్నాడు

ముందు నీకు అమ్మాయి నచ్చితే మీ వాళ్ళొచ్చి చూడవచ్చు. ఫోటో పంపించు వారిక్కడకు రావాలంటే కారు పంపిస్తాను పోతే అతిధులు, స్నేహితులు, బంధువులు చూడడానికి మీయిష్టం

నేను ఖర్చుకి వెనుకాడను 'ఫోటో, జేబులో నుంచి మరోసారి తీసి చూసుకుంటూ అన్నాడు కనకారావు

మీ యిష్టం అంటూ ఫోటో తీసుకున్నాడు గోపాలరావు

ఇంక చివరి విషయం విను నీకు అమ్మాయి నచ్చింది మీ వాళ్ళకు నచ్చకపోతే ధైర్యంచేసి పెళ్ళి చేసుకోగలవా' మీ వాళ్ళని ఎదిరించగలవా. లేదంటే యిప్పటి వరకూ అయిన ఖర్చు- పెట్రోలు, రూము రెంటు, కాఫీ ఖర్చు మొత్తం అయిదొందలు నువ్వే చెల్లించాల్సి వుంటుంది. అంగీకార

మేనా?" అడిగాడు ఆయన.

"నాకు నచ్చింది మీ అమ్మాయి. మా వాళ్ళక్కూడా నచ్చుతుంది" చెప్పి లేచాడు గోపాలరావు.

కనకారావు అతన్ని కారులో ఆఫీసు దగ్గర డ్రాప్ చేసి వెళ్ళిపోయాడు. గోపాలరావులో ఆనందం ... సంతోషం.

* * * * * *

గోపాలరావు తండ్రిని కలిసి వివరించాడు. శివరామయ్య ఎంతో ఆలోచించాడు. కాని కనకారావు గురించి గుర్తుకురాలేదు. అది మంచిదనుకున్నాడు. లేకపోతే తన అవినీతి బతుకు గురించి హేళన చేయవచ్చును. మరో వైపు తామెళ్ళి మందాకినిని చూడటం అనవసరమనిపించింది. అందగత్తె కోడలు, గొప్పింటి వియ్యంకుడు ... ఇంతకన్నా ఏం కావాలి!

మూడో రోజు మళ్ళీ గోపాలరావుని కలిసాడు కనకారావు.

"ఏమన్నారు మీవాళ్ళు" అంటూ పాయింటులో కొచ్చేసాడాయన.

"మా అందరికీ నచ్చింది. మీరు కారు పంపిస్తే వాళ్లొస్తారిక్కడకు.". వినయంగా చెప్పాడు గోపాలరావు.

కనకారావు జేబులోంచి ఓ ఫోటో తీసాడు. "ఈ కుర్రాడు ఓవర్సీస్ బాంకులో కాషియరు. మాకు దూరపు బంధువని తెలిసింది. మా అమ్మాయి గురించి తెలియగానే ఒకాయన యీ ఫోటో తెచ్చి యిచ్చాడు. ఇంతకీ ఎలాగున్నాడు కుర్రాడు?" తీక్షణంగా చూసాడాయన.

గోపాలరావులో వణుకు ప్రారంభమయింది. తనకు పోటీగా తయారైనాడా? నోరు పెగల టంలేదు. తనకు కావలసిన అందం, డబ్బు యీ వెధవ తన్నుకుపోతాడేమో ... వెంటనే ఫీల్డులోకి వెళ్లకపోతే తనకు మిగిలేది ఆయాసం, శ్రమ ..." మీకెలా వున్నాడు" ఎదరు ప్రశ్న వేశాడు ఏం తోచక.

"నాకు బాగోదంకాదు. మందాకినికి నచ్చాలి. ఉదయమే వచ్చింది ఈ ఫోటో. మా ఆవిడక్కూడా చూపలేదు. మరో విషయం. నాకైతే యీ సంబంధం నచ్చలేదు. బంధువులతో సంబంధం కలుపుకోకూడదనేది నా పాలసీ. నువ్వు నాకు నచ్చావు. ముఖ్యంగా నా ఫ్రెండు - అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు వున్న ఆఫీసులో నువ్వు పనిచేస్తున్నావు. వాడి సాయంతో నీకు మంచి సీటో, ప్రమోషనో యిప్పించాలన్నది నా ఉద్దేశ్యం. కాని యిప్పుడు నా కూతురు యీ ఫోటో చూస్తే మాత్రం నిన్ను కాదంటుందేమోనని భయపడుతున్నాను. అందుకే నేను తొందరపడుతున్నాను. "కనకారావు ఫోటోని జేబులోకి తోసేసాడు.

గోపాలరావు కూడా భయపడుతున్నాడు. ఆ విషయాన్ని గ్రహించగానే-

"అయితే మనంమీ యింటికే వెడదామా ... లేక మీ వాళ్ళనే యిక్కడకు తీసుకువస్తావా ... నాకు హోమ్ మినిస్టరుతో పనుంది. లేకపోతే నేనే కారు డ్రైవ్ చేసేవాడిని, డ్రైవరు కూడా లేడు ..." అన్నాడాయన.

"కారెందుకులెండి ...మీరిక్కడే వుండండి .. నేను వెళ్ళి తీసుకువస్తాను. ఇంక మీ అమ్మాయిని చూడనవసరంలేదు. కేవలం మాటలు, అంతే!" గోపాలరావు సవినయంగా చెప్పాడు.

కనకారావు వంద రూపాయల నోటు తీసి అతనికందిస్తూ "ఇది దారి ఖర్చుల నిమిత్తం ... సరిపోతుందా" అన్నాడు.

"ఎందుకండీ యీ డబ్బు" అంటూనే అందుకున్నాడా నోటుని. గోపాలరావు వెళ్ళిపోయాడు.

* * * * * *

ఎనిమిది గంటలకు తిరిగివచ్చాడు గోపాలరావు.

కిటికీలో నుంచి ప్రపంచాన్ని చూస్తున్న కనకారావు, బజ్జరు శబ్దంతో తలుపు తీశాడు. "రావయ్యా ..." అంటూ ఆహ్వానించాడు.

"మావాళ్ళు రాలేదు. నాన్నగారికి వంట్లో బాగుండలేదు. నన్నే మాట్లాడమని చెప్పారు ... విషయాలు చెప్పు."

"నాదేముంది. మీ యిష్టం. అంత్య నిష్ఠూరంకన్న ఆది నిష్ఠూరమే మంచిది. నాకైలాగైనా సమ్మతమే ... ఇంతకీ ఏమన్నారు మీ ఫాదరు". కనకారావు ఏదో ఆలోచిస్తూ అడిగాడు.

గోపాలరావు యిబ్బంది ఫీలవుతున్నాడు "నాన్నగారికి రాబడి లేకపోవటంతో, మనసు బాగుండటంలేదు. పెళ్ళికూడా ఆర్భాటంగా వుండనవసరంలేదు. ఆ ఖర్చుకూడా కట్నం కింద యిచ్చేయమన్నారు" అన్నాడు ఎల్లాగో.

"మీ యిష్టం. ఇంతకీ కట్నం ఎంత కావాలి ... మొత్తంమీద ఎంత కావాలి ..." ప్రశ్నించాడు కనకారావు.

గోపాలరావు సంశయిస్తున్నాడు.

"చెప్పవయ్యా ... నిర్భయంగా అడుగు. ఇది వ్యవహారం. ఇంతకీ కాష్ కావాలా, చెక్ యిమ్మంటావా ... నీపేరనా, అమ్మాయి పేరనా!"

ఇప్పుడు కూడా గోపాలరావుకి కంగారుగానే వుంది.

జేబులో నుంచి చెక్కు పుస్తకం తీసాడు కనకారావు "డబ్బు యిస్తే యీ రోజుల్లో ప్రమాదం దొంగల భయం అందుకే చెక్కు యిస్తాను బాంకులో వేసుకో . కావలసినప్పుడు తీసుకోవచ్చు ఏమంటావ్ ." అంటూ ఎనభైవేలకు రాసాడు చెక్కుని ఆయన.


చెక్కు అందుకోగానే చేతులు వణికాయి గోపాలరావుకి.

"ఖర్చుల కోసం రెండు వేలు యిస్తున్నాను. వివాహం గుళ్లో .. నేనూ మీ ఫాదరుతో ఏకీభవిస్తున్నాను. ధరలు యిలా మండిపోతుంటే బంధువులు, స్నేహితుల్ని ఆహ్వానించటంలో అర్థంలేదు. ఆ ఖర్చు మనకే మిగలాలి. రోజుల్నిబట్టి మనము మారాలి. అవునా?" కనకారావు వాస్తవం గురించి బోధించ సాగాడు. కరెక్ట్ అని మాత్రం అన్నాడు గోపాలరావు.

"ఇంక చివరగా చిన్న విషయం. మందాకిని గారాబుగా పెరిగిన పిల్ల.. దాన్ని కష్టపెట్టినా, యిబ్బంది పెట్టినా పరిస్థితులు ఎంతో దూరం వెడతాయి. నా పలుకుబడి, డబ్బు, హోదా గురించి నీకు తెలుసుగా నువ్వు మనస్ఫూర్తిగా యిష్టపడుతున్నట్టేగా.. ఇప్పటికైనా మించి పోయింది లేదు... లేదంటే బాంకు కాషియరు కోసం ప్రయత్నించమంటావా.." అంటూ ఫోటో కోసం జేబులో చేయి పెట్టాడు కనకారావు.

కూతురి పట్ల వున్న ప్రేమ, మమకారం ఆ తండ్రి మాటల్లో ప్రతిధ్వనిస్తోంది. గోపాలరావు కాబోయే మావగారి చేతిలో చేయి వేసాడు. "మీకేం ఫరవాలేదు. నేను ప్రేమగానే నా భార్యని చూసుకుంటాను. నేను ప్రస్తుతానికే డబ్బు మనిషిని" అన్నట్టుగా చూసాడు.

వారం తరవాత మందాకిని గోపాలరావు భార్య అయిపోయింది ఆ పూరి వెంకటేశ్వరాలయంలో. శివరామయ్య, కనకారావు తరపున మొత్తం మీద పాతిక వరకూ వివాహానికి హాజరయ్యారు. డబ్బు పూర్తిగా తమకే మిగిలినందుకు శివరామయ్య,



# సంక్రాంతి పర్వదినం.

ఉత్తరాయణ పుణ్యకాలమ్మున మకరసంక్రమణ విప్ర ముహూర్తమ్మున
చిత్తద్యుతిని కలిగించు సంక్రాంతి లక్ష్మి పుష్పరాగమాలికల అలంకంచె
కీర్తి కాంతులీనుచు నవధాన్యరాశులు ప్రతియింట జోగాడగ
ఒత్తగిల్లిన రైతన్నల మెతమెత్తని మనస్సులు కడు కమ్మగా పొంగలించె

నిలువు నామముతో టి హరిల్లో రంగయను హరిదాసుని ధాటి
నెలవు నెలవును దాటి మురిపించె పలు యెదల నలు మూలల మీటుచున్
తెలవారక ముందే భోగిమంటలు లేచె ఎల్లర రప్పించి వడివడిగ
చలిగిలిపోయి చక్కిలిగిలులాయె సరసోక్తులు పలుదెసల నిండుకొనగన్

వేదమంత్రాలు పలుకుచు విప్రవరులు శాంతిపూజలు చేయగ
నాద స్వరాల కులుకుచు గంగిరెద్దులు కడుముద్దుగ దండాలు పెట్టి
వాద ప్రతివాదమ్ములు పలుపందెములై పట్లెపట్లు అందములై కనువిందు చేకూర్చ
మోదభరితమయ్యె ప్రతి డెందము వినోద వేడ్కలన్ పరవశించి పాడ

రంగురంగుల ముగ్గుల నడుమ గొబ్బెమ్మలు కొల్వుగూడగ
కొంగులు బిగగట్టి పంచదార రాచిల్కలు యింపు సొంపుల నటన మాడె
హంగు లొలకబోసి పేరంటాలు పిలిచి బోడికలు పదింపదిగా పోసి
చెంగున వాయనాలు దాచి ముదము కూర్తురె ముదుముద్దుగ ముదిత లెల్లరున్

గోమాతలు పలుపూజలు గైగొను మహా పర్వదినమిది
జామాతలు మరియాద లందెడి పురస్కార దినమిది..
భూమాత కడుపుపండి అన్నదాత నాదుకొనే శుభ దినమిది
శ్రీమాత ఎదదనిండి విశ్వదాతల నుద్ధతించు గర్వదినమిది

–డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

# గెలుపు ఓడింది

గోపాలరావు సంతోషించారు.

కనకారావు అల్లుడికి ఓ యిల్లు చూసి, అందులోకి దంపతులని ప్రవేశింప చేసి జాగ్రత్తలు చెప్పి వెళ్ళిపోయాడు

★ ★ ★ ★

ఓ రోజు ఆఫీసు కొచ్చింది కళ్యాణి మాజీ ఫ్రెండు గోపాలరావుని కలిసింది తను ఆమెను చూడగానే గతం గుర్తొచ్చి కోపం వచ్చినా, వెంటనే తమాయించుకున్నాడు, ముఖమంతా నవ్వుని పులుముకున్నాడు కూర్చునేందుకు కుర్చీ చూపించాడు

"బాగున్నారా" పులకరించింది కళ్యాణి

ఏదో భగవంతుడి దయవల్ల నిర్లిప్తంగానే అన్నాడతను

'మీ లాటి వారికి భగవంతుడి దయ ఎందుకు కల్పవృక్షం లాటి మావగారు, కామధేనువు లాటి భార్యామణి, పుష్పక విమానం లాటి అత్తగారు లభించాలని కోరుకుంటారుగా,అందుకే పూజలు, వ్రతాలు చేస్తారుగా అంటూ నవ్వేసింది కళ్యాణి.

అది జోకో, ఎగతాళో అర్థం కాలేదు అతనికి

గోపాలరావు మవునంగా వుండిపోయాడు ఇద్దరి మధ్య సాహితీ సమితి మీద కబుర్లు, రాజకీయాల గురించి దొర్లాయి

"మీరు పెళ్ళి చేసుకున్నారని, మీ మావగారు పెద్ద కంట్రాక్టరు అని . కట్నం కానుకలు దండీగా కొట్టేరని, మందాకిని ఒక్కతే కూతురుట ప్రీమియర్ పద్మిని కారు కూడా వుందని తెలిసింది పోనీలెండి, నన్ను కాదన్నా మంచి ఛాన్సే కొట్టేసారు . అయినా యీ రోజుల్లో చాలా మందికి డబ్బే కావాలిగా మరి అమె ఎగతాళి చేస్తోంది

"గోపాలరావు అంటే ఏమనుకున్నారు! మీరు కాదంటే నాకు పిల్లే దొరకదా! కట్నమే రాదా ఎంతైనా మగాడు మగాడే' మర్దరు చేసినంత గర్వంగా చెప్పాడు తను

"చాలా సంతోషం ఇంతకీ మందాకిని యిప్పుడు కూడా వంటికి క్రీములు, పౌడర్లు, స్నోలు వాడుతోందా' చటుక్కున అంది ఆమె

ఆ మాటలకాతను అదిరిపడ్డాడు "వాట్, నా భార్య మీ కంటే అందంగా వుంటుంది సౌందర్య సాధనాలు వాడవలసిన కర్మ తనకేమీ లేదు అవన్నీ మీలాటి ఉద్యోగస్తులకు అవసరం ఆడబుద్ధి పోనిచ్చుకున్నారు కాదు." గోపాలరావు కూడా వెటకారాన్ని తిప్పి కొట్టాడు

'ఇంతకీ మీ మావగారిచ్చిన బాంక్ చెక్కుని కాష్ చేసేరా లేదు ఏం బహుమతులు, వస్తువులు యిచ్చాడు?

కళ్యాణి అతిగా మాట్లాడి విసిగిస్తున్నట్టని పించింది

ప్రస్తుతంకి డబ్బు అవసరం రాలేదు అందుకే అట్టే పెట్టాను ఆరు నెలల వరకూ చెక్కుకి ప్రాణం వుంటుందిగా అన్నాడు గోపాలరావు

మీరు మోసపోయారని నేను చెప్పను ఎందుకంటే మీ లాటి వరుళ్ళకి బాగానే బుద్ధి చెప్తున్నారు నేటి ఆడపిల్లల తల్లిదండ్రులు కనకారావు కంట్రాక్టరు కాదు మా వారి బాంకులో పని చేసే కారు డ్రైవరు ప్రస్తుతం సస్పెన్షన్‌లో కూడా వున్నాడు ఓ ఫ్రెండు దగ్గర ప్రిమియర్ పద్మిని కారు అడిగి కనకారావుని మీ దగ్గరకు పంపించాను నేను ఆయనకు నేను, మా వారు ట్రైనింగు యిచ్చాం మొత్తానికి నాటకాన్ని రక్తి కట్టించాడు మీకు ఇండియాలో వున్న బాంకుల గురించి తెలియదు కాబోలు మీ కిచ్చిన బాంకు చెక్కు చెల్లదు ఆ బాంకు ప్రస్తుతం లేదు పైగా దానిమీద వేసిన తేదీలో పదేళ్ళ క్రితం నాటి సంవత్సరం' వేయబడింది డబ్బు ధ్యాసలో మీరు యిదంతా గమనించినట్టు లేదు పైగా పెళ్ళి ఖర్చులకు కనకారావుకి నేనే రెండు వేలు యిచ్చాను పాపం, మందాకినికి పెళ్ళి చేయలేక పోతున్నాడని తెలిసి, అతనిమీద జాలితో, మీ మీద యిలా కక్ష తీర్చుకున్నాను ఇప్పుడు చెప్పండి, గెలిచిం దెవరో? కళ్యాణి యింకా ఏదో చెప్తూనే వుంది

"ఇది నిజమైనా ఎందుకిలా చేసినట్టు ఆమె మాటలకు అడ్డుపడుతూ అడిగాడు గోపాలరావు

'అవునో కాదో మందాకినిని, కనకారావుని అడగండి ఇప్పుడు మీరేం చేయలేరు కనకారావుకి పోలీసులతో బాగా పరిచయం వుంది ఆయన బావమరిది 'ఇనస్పెక్టరు కూడా! పైగా మీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, సారీ మా మేనమామ ఆయనకు బాగా తెలుసు మీరేం దౌర్జన్యం జరిపినా, మీ అడ్రస్సులు మార్చేయ గలరు కాబట్టి మీకు ముందే చెప్తున్నాను అటువంటి ఆలోచనలు పెట్టుకోకండి జాగ్రత్తగా వుండమని మాత్రం నా సలహా! కళ్యాణి గీతోపదేశం చేసింది

మి మ్మల్ని కాదన్నా ననేగా యిలా చేసారూ?" ప్రశ్నించాడతను

"కాదు మీలాటి వారికి కనువిప్పు కలిగించాలనే నాలాటి వారు యిలా చేయవలసి వస్తుంది నూరు అబద్ధాలాడి ఓ ఆడపిల్ల పెళ్ళి చేయమన్నారు కాని ఓ చిన్న మోసం చేసి పెళ్ళి చేయటంలో తప్పు లేదని నేటి పరిస్థితులు తెలుపు తున్నాయి వరుళ్ళు పోట్లగిత్తలైతే, ఆడపిల్లలు, వారిని కన్నవాళ్ళు ఆబోతుల్లా ప్రవర్తించక తప్పదు ఎవరి న్యాయం, నీతి వారి కుంటుంది మీకు ఓ మంచి సంబంధం చూసానన్న తృప్తి నాకు మిగిలింది. అదే నాకు పది వేలు కళ్యాణి చెప్పటం ముగించి వెళ్ళిపోయింది, అతని దగ్గర సెలవు తీసుకుని

గోపాలరావు మనసంతా కోపం, కసి, ఆవేశం, చికాకుతో నిండిపోయింది □